# బదిలీపై వెళ్లిన అధికారులను సన్మానించిన గర్దాసు విక్రమ్





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 5:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా 6 సంవత్సరాలు విశేషమైన సేవలు అందించిన ఎస్.కె రసూల్ వ్యవసాయ విస్తరణ అధికారిగా రైతులకు గత 7 సంవత్సరాలనుండి విశేష సేవలు అందించి వ్యవసాయ విస్తరణ అధికారి మామిండ్ల కిరణ్ బదిలీ పైన వెళ్లడం తో గ్రామపంచాయతీ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసి సన్మానించి వారి సేవలను గుర్తుచేసిన సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ అనంతరం మాట్లాడుతూ , ప్రజాప్రతినిధులు గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు, గ్రామ రైతులు , మహిళలు, గ్రామం లోపని చేసే ఇతర శాఖల అధికారులు,పంచాయతీ సిబ్బంది.బదిలీ పైన వెళ్తున్న అధికారుల సేవలకు గాను వారికి జ్ఞాపికను అందజేసి వారికి సన్మానం చేశారు . వారు భవిష్యత్ లో ఎక్కడ పనిచేసిన వారు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకున్నారు.



## నిరుపేద బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 5:** మండలంలోని వివిధ గ్రామాలలో నిరుపేద బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మడిపల్లి మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కిన్నెర రమణమ్మ ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మహబూబ్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డిలు శుక్రవారం బాధిత కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధితులకు 25 కేజీల బియ్యం, రూ.3 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిల సహకారంతో మండలంలోని నిరుపేద బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు సకాలంలో చేరే విధంగా కృషి చేస్తామన్నారు. పేదలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మడిపెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి,మాజీ సర్పంచ్లు రావుల వెంకటరెడ్డి,గడీల మాధవి సాయిలు,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, ఎండి యాకూబ్,చల్ల మీనారెడ్డి,మహంకాళి సంపత్,యర్రం రాజు యాదవ్, అబ్బనపురి వెంకటాచారి చెడుపల్లి శ్రీను, బాల్య ఐలయ్య,వేల్పుల హరీష్, వేల్పుల భార్గవ్, తూర్పాటి నాగరాజు, పస్తం సైదులు, తూర్పాటి జిందాసాహెబ్, కిన్నెర జగన్నాథం, తూర్పాటి అర్జున్, తూర్పాటి సారయ్య, తూర్పాటి పిచ్చయ్య, తూర్పాటి ముత్తమ్మ, అల్లం సైదమ్మ, కిన్నెర సంతోష్,వేల్పుల మంజుల, వేల్పుల ఎర్రింకులు, వేల్పుల ఎల్లమ్మ, వేల్పుల రాధా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారంతో ప్రగతి వెలుగులు

### ఈదులపల్లి, మోత్కులగూడలో
### హైమాస్టు లైట్ల ప్రారంభం
### ఎమ్మెల్సీకి గ్రామస్తుల కృతజ్ఞతలు




**తొలి అక్షరం/నందిగామ, జూన్ 05:** నందిగామ మండలంలోని ఈదులపల్లి, మోత్కులగూడ గ్రామాల్లో గురువారం సాయంత్రం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్వీయ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవం జరిగింది. ఈదులపల్లిలో రెండు, మోత్కులగూడలో ఒక హైమాస్టు లైట్ను ఇన్స్టాల్ చేశారు.ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, స్థానిక లాంఛనికులు, గ్రామ సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు. సభలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గ్రామాల మౌలిక అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తానని, రావలసిన సహకారాన్ని అందిస్తానని తెలిపారు.గ్రామస్తులు హైమాస్ట్ లైట్ల ఏర్పాటు వల్ల రాత్రి భద్రత, వాహనదారులకు సౌకర్యం మెరుగవుతుందని, మన గ్రామంలో ఈ సేవ అందించినందుకు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఈదులపల్లి సర్పంచ్ బంటారం సులోచన గణేష్ గౌడ్, ఉపసర్పంచ్ శేఖర్ సంధ్యారాణి, మోత్కులగూడ సర్పంచ్ లావణ్య రమేష్, ఉపసర్పంచ్ నర్సిములు, వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు, శ్రీనివాసులగూడ సర్పంచ్ కుమ్మరి పద్మమ్మ-కృష్ణయ్య, నాగులపల్లి సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటిన రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 5:**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ రోజు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, రామన్నపేట ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా జి. సబిత సీనియర్ సివిల్ జడ్జి కమ్ ఛైర్మన్, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, రామన్నపేట మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్. శిరీష ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, వి. రత్నకుమారి అదనపు జూనియర్ సివిల్ జడ్జి, డి. సత్తయ్య సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ సుక్క శ్రవణ్ కుమార్ ప్యానెల్ అడ్వకేట్లు కూనూరు శ్రీనివాస్ సోమ సతీష్ రెడ్డి బర్లా డేవిడ్ , లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ నోముల స్వామి ఎన్. వెంకటేశ్వర్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామన్నపేట, కోర్టు కానిస్టేబుళ్లు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని అందరికీ అవగాహన కల్పించారు.

# మూడోసారి మహాలక్ష్మి అడుగులు.. నిరాశలో ఉన్న కుటుంబానికి ధైర్యంగా నిలిచిన సమ్మయ్య గౌడ్

### ఆడపిల్ల పుట్టిందని బాధపడొద్దు..
### భవిష్యత్తులో గర్వపడే రోజు వస్తుంది
### ఉప్పరపల్లి దంపతులకు పరామర్శ.. చిన్నారుల
### విద్యకు అండగా ఉంటానని భరోసా
### ఆడబిడ్డలను గౌరవించే సమాజమే నిజమైన
### అభివృద్ధి సాధిస్తుంది: చిలువేరు సమ్మయ్య గౌడ్





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూన్ 5:** జన్మించిన ప్రతి ఆడబిడ్డ ఇంటి గడప దాటే మహాలక్ష్మి రూపమేనని, వారిని భారంగా కాకుండా భవిష్యత్తు వెలుగులుగా చూడాలని ప్రముఖ సామాజిక సేవకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పేర్కొన్నారు. మూడోసారి కూడా ఆడబిడ్డ పుట్టిందనే కారణంతో ఆందోళనలో ఉన్న ఓ కుటుంబానికి ఆయన ఇచ్చిన భరోసా ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నాలుగో వార్డు సభ్యుడు మంద ప్రవీణ్ శ్రావణి దంపతులకు మహబూబాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రెండో కాన్పులో మరో ఆడబిడ్డ జన్మించింది. ఇప్పటికే తొలి కాన్పులో కవల ఆడపిల్లలు సుభిక్ష, ఆద్య ఉండగా, మూడోసారి కూడా ఆడశిశువే జన్మించడంతో కుటుంబ సభ్యులు కొంత నిరాశకు గురైనట్లు తెలిసింది.ఈ విషయం తెలుసుకున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ వెంటనే ఆసుపత్రికి చేరుకుని తల్లిబిడ్డలను పరామర్శించారు. వైద్యులను అడిగి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, తల్లీబిడ్డలు క్షేమంగా ఉండటంపై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆడపిల్లలు ఏ కుటుంబానికైనా వరప్రసాదం. నేడు మహిళలు విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, రాజకీయాలు, విజ్ఞాన శాస్త్రం వంటి అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారు. ఆడపిల్లలు పుట్టారనే కారణంతో ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదు. రేపటి రోజున ఇదే పిల్లలు కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా నిలుస్తారు" అని అన్నారు.అంతేకాకుండా చిన్నారుల భవిష్యత్తు కోసం అవసరమైతే తాను అండగా నిలుస్తానని, వారి చదువు కోసం కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. సమ్మయ్య గౌడ్ ఇచ్చిన భరోసాతో కుటుంబ సభ్యుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.అనంతరం తల్లికి పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, ఆడబిడ్డలను గౌరవించే కుటుంబాలు, సమాజాలే అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, ఎంఆర్పీఎస్ నాయకులు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మా అయ్య జాగీరే ఔను



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 5:** తెలంగాణ మా అయ్యల జాగీరే మా తాత ముత్తాతలు మా అయ్యలు మేము అందరం ఈ మట్టి బిడ్డలమే ఈ నేల మీదనే మా పుట్టుక మా తప్పటడుగులు మా జీవితమంతా.. మా నిర్జీవ దేహాలు కూడా ఈ నేలలోనే.. ఈ నేలనే ఈ గడ్డనే నేర్పింది ప్రశ్నించమని ఆధిపత్యాన్ని అంగీకరించొద్దని గౌరవాలు కాపాడుకోమని ఇన్ని నేర్పిన ఈ తెలంగాణ గడ్డ ఎవడు ఒప్పుకున్న ఒప్పుకోకున్న మా అయ్య జాగీరే.. రాజ్యాంగం గురించి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నవ్ కదా? అ రూలు బుక్కుల్లో ఉన్న సమానత్వం,సౌభ్రాతృత్వం ఎందుకు పాటించలేదు? దశాబ్దాలుగా మమ్మల్ని రెండో తరగతిగనే చూసినవ్ కదా.. మాకు రావల్సినవి బలవంతంగా గుంజుకుంటివి కదా.. మా సంస్కృతి,సాంప్రదాయలను నాశనం చేస్తివి కదా.. ఇప్పుడు మళ్ళేం చేద్దామనొస్తున్నవ్? వేరు పడ్డం.. కాదు కాదు మీ బలవంతపు కౌగిల్ల నుండి విడిపించుకున్నం.. ఇప్పుడిప్పుడే స్వేచ్ఛా జీవితాలు నిర్మించుకుంటున్నం.. శిథిలం చేయబడ్డ మా చిరునామాను తిరిగి రాసుకుంటున్నం.. ప్రపంచ పటంలో గర్వంగా నిలబడే ప్రయత్నం చేస్తున్నం.. ఇప్పుడు మళ్ళొచ్చి మా అస్తిత్వాన్ని ప్రశ్నించే ప్రయత్నం చేస్తుంటే చూస్తూ ఊకుంటమనుకున్నవ.. మళ్ళీ చెబుతున్నం ఈ తెలంగాణ మా అయ్య జాగీరే అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ తెలంగాణ మా అయ్య జాగీరే.. మీ జాగీరు కాదు మీ అయ్యల జాగీరు కాదు.. – డాక్టర్ ఫిరోజ్

# అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

### • అందచేసిన సర్పంచ్ కంటెస్టెంట్
### అభ్యర్థి బండారి స్వప్న రాము

**తొలి అక్షరం/వలిగొండ జూన్ 05:** పులిగిల్ల గ్రామం లో ఇటీవల వేముల ఎల్లమ్మ (65) అనే మహిళా చాల రోజుల నుండి అనారోగ్యం తో బాధపడుతూ గురువారం రోజు మరణించడం జరిగింది పేద కుటుంబం కావడంతో అదే గ్రామానికి చెందిన సర్పంచ్ కంటెస్టెంట్ అభ్యర్థి బండారి స్వప్న రాము 5000/- రూపాయలు 50 కేజీ ల బియ్యం ఆర్థిక సహాయంగా అందచేసి వారి కుటుంబానికి భరోసాగా నిలిచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులిగిల్ల గ్రామంలో ప్రతి పేద కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటామని అనారోగ్యం తో చనిపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేసారు రాష్టం లో ఉన్న ప్రతి పేద వాడి ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యతే అని గుర్తుచేశారు ఈ కార్యక్రమం లో బండారి శ్రీకాంత్ వేముల ప్రశాంత్ వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



